వృద్ధులకు బాసటగా నిలవాలి

విశాలాంధ్ర - విజయనగరంటౌన్ : రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకుని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయనగరం ఆధ్వర్యంలో ప్రేమ సమాజంలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్ర శాసనసభ సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి, విజయనగరం నియోజకవర్గ పార్టీ పరిశీలకులు నరేష్ కుమార్ అగర్వాల్ చేతుల మీదుగా ప్రేమ సమాజంలోని వృద్ధులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. వయోవృద్ధులను వీరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వీరి రాక సందర్భంగా ప్రేమ సమాజం నిర్వాహకులు డాక్టర్ బి ఎస్ఆర్ మూర్తి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, జోనల్ ఇంఛార్జి గుజ్జల నారాయ ణరావు మాట్లాడుతూ వృద్ధులకు బాసటగా నిలవాలని సేవా కార్య క్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జులు ఎస్వీవి రాజేష్, ముద్దాడ మధు, ముచ్చు శ్రీనివా సరావు, కార్పొరేటర్లు బండారు ఆనంద్, మారోజు శ్రీనివాస రావు లతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

సీఎం జన్మదినాన జెడ్పీ ఛైర్మన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

చీపురుపల్లి: బాయ్స్ హై స్కూల్లో ఎనిమిదో తరగతి విద్యార్థు లకు టేబుల్ పంపిణీ చేసిన జిల్లా పరిషత్ చేర్మెన్ మజ్జి శ్రీనివాసరావు. చీపురుపల్లి మండలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా మెడికల్ క్యాంప్, రక్తదాన శిబిరాన్ని విజయనగరం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేశారు. అనంతరం జగనన్న జన్మదిన వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఆటలపోటీల్లో విజేతలకు బహుమతులు అందిం చారు. అనంతరం పట్నంలో ప్రభుత్వం బాయ్స్ హై స్కూల్ లో ఎనిమిదో తరగతి విద్యార్థి విద్యార్థులకు టేబుల్ పంపిణీ చేసారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారిగా నియమి తులైన లింగేశ్వర్‌రెడ్డి, పలాస నియోజకవర్గం వైసీపీ పరిశీలకులు కేవి సూర్య నారాయణ రాజు(పులిరాజు), జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, మండల నాయ కులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పండుగ వాతావరణాన్ని తలపించిన సీఎం జన్మదిన వేడుకలు : ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: వైకాపా నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి వై. యస్. జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అనం తరం నియోజకవర్గ నాలుగు మండలాలకు చెందిన మండల పరిషత్ అధ్యక్షులు, జడ్పీటీసీలు ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులుతో కలిసి ముందుగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేకును ఎమ్మెల్యే కట్ చేశారు. బొబ్బిలి పట్టణంలో గల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్ వారిచే మెగా రక్తదాన శిబిరం ప్రారంభించారు. అనంతరం పట్టణంలో గల 8వ వార్డు ఇంచార్జ్ ముగిది మురళికృష్ణ ఆధ్వ ర్యంలో ఎమ్మెల్యే విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బొబ్బిలి,బాడంగి,రామభద్రపురం, తెర్లాం మండలాల అధ్యక్షులు, ఎంపీపీలు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి : రామకృష్ణ నాయుడు పిలుపు

- రేగిడి నుంచి 30 వేల పైచిలుక కార్యకర్తల రాకకు చర్యలు

-పర్యటన పిలుపుపై కార్యకర్తల్లో ఉత్సాహం

విశాలాంధ్ర-రేగిడి: మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం రాజాం నియోజక వర్గం లో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం లో భాగంగా మాజీ ఎంపీపీ కిమిడి రామకృష్ణ నాయుడు తనయుడు వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు రేగిడి మండలంలో 39 పంచాయతీల ఉణుకూరు కోడిస తాటిపాడు తునివాడ, పుర్లి, దేవదల, లచ్చన్నవలస, తోకలవల, చిన్న శిర్లం, వివిధ గ్రామాలలో గురువారం విస్తృత ప్రచారం చేపట్టారు. చంద్రబాబు పర్యటనకు రేగిడి మండలం నుండి 30 వేల పైచిలుక టిడిపి కార్యకర్తలు రాక కోసం తీవ్ర కసరత్తు చేపడుతున్నట్లు మాజీ ఎంపీపీ కిమిడి రామకృష్ణనాయుడు వెల్లడించారు. గురువారం సాయంత్రం మూడు గంటలకు ఉంగరాడ మెట్ జంక్షన్ నుండి బైక్ ర్యాలీలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. బాబు పర్యటన విజయవంతం చేయడానికి కిమిడి రామకృష్ణ నాయుడు తనయుడు వినయ్ కుమార్ మండలంలోని 39 పంచాయతీలు కార్యకర్తలకు పిలుపునివ్వడంతో టీడీపీ నాయకులు కార్యకర్తలు ఉత్సాహం తో ఉరకల వేస్తూ బాబు పర్యటనపై కార్యకర్తలు ఫుల్ జోష్ లో ఉన్నారు.

నేటి నుంచి జిల్లాలో చంద్రబాబు పర్యటన



విశాలాంధ్ర-విజయనగరం: విజయ నగరం జిల్లాలో మూడు రోజుల పాటు టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పర్యటించ నున్నారు. గురువారం నంచి శనివారం వరకు మూడురోజుల పాటు పర్యటన సాగుతుంది. రాజాం, బొబ్బిలి,విజయనగరం పట్టణాలలో మూడు చోట్ల బహిరంగ సభల్లో మాట్లాడతారు. అలాగే రోడ్‌షోల్లో కూడా పాల్గొంటారు. జిల్లా టిడిపి కార్యాలయానికి అందిన సమాచారం ప్రకారం గురువారం సాయంత్రం 5.30 గంటలకు రాజాం పట్టణం చేరుకుంటారు. చిలకపాలెం, రాపాక, పొందూరు, పొగిరి, వీఆర్ అగ్రహారం మీదుగా రాజాం పట్టణంలోని చైతన్య జూనియర్ కళాశాల వద్దకు చేరుకుంటారు.అక్కడ నుంచి మోర్ మార్కెట్ వరకు రోడ్ షో ఉంటుంది. సాయంత్రం 6 నుంచి 7.30 గంటల వరకు మోర్ మార్కెట్ వద్ద బహిరంగ సభలో మాట్లాడతారు. అనంతరం 7.45 గంటల నుంచి 9వరకు ఆర్‌సిఎం చర్చ్‌లో జరిగే క్రిస్మస్ వేడుకలలో పాల్గొంటారు. 23వ తేదీ మధ్యాహ్నం రాజాం తృప్తి రిసార్ట్స్ నుంచి బయలు దేరి సాయంత్రం 5.30 గంటలకు బొబ్బిలి చర్చ్ సెంటర్ చేరు కుంటారు. బొబ్బిలి లో టిటిడి కళ్యాణమండపం, కళాభారతి వీధి వద్ద బహిరంగ సభలో మాట్లాడతారు.రాత్రి బొబ్బిలి కోటలో బసచేస్తారు. శనివారం మధ్యాహ్నం 1.30 గంటల కు బొబ్బిలి కోట నుంచి బయలుదేరి సాయంత్రం 5 గంటలకు వెంటకలక్ష్మి థియేటర్ జంక్షన్ కు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్ షోలో పాల్గొంటారు. కన్యకాపరమేశ్వరి, గంటస్తంభం, మూడులాంతర్లు మీదుగా కోట జంక్షన్ చేరుకుం టారు. అక్కడ బహిరంగ సభలో మాట్లాడతారు. అనంతరం విశాఖ ఎయిర్ పోర్ట్‌కు చేరుకుని హైదరాబాద్ వెళతారు.

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కొత్తవలస: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలోని జంక్షన్లో ఎమ్మెల్యే కడు బండి శ్రీనివాసరావు ఘనంగా నిర్వహించారు. ముఖ్య మంత్రి జన్మదిన వేడుకలు సందర్భంగా కేకు కట్ చేసి, జంక్షన్లో గల స్వర్గీయ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పరిశీలకులు తైనాల సత్యనారాయణ, నెక్కల నాయుడు బాబు, వైసీపీ నేతలు పాల్గొన్నారు

నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయంకుంటే కఠిన చర్యలు

జిల్లా వ్యవసాయ అధికారివి రామారావు

విశాలాంధ్ర-వంగర: ప్రభుత్వ నిబంధనలు ప్రకారం రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయాదికారివిటి.రామారావుహెచ్చరించారు. వంగర మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ,ఎఫ్ టిఓ,లు సంబంధితతదితర శాఖాధికారులతో సమావేశం జరిపి సమీక్షించారు. ధాన్యం కొనుగోలు లో ప్రభుత్వ నిబంధనలు ప్రకారమే, కొనుగోలు చేయాలని,లేకుంటే అందుకు బాధ్యులు పై కఠిన చర్యలు తప్పవని మరోసారిహెచ్చరించారు. గత ఏడాది కన్నా ఈ ఏడాదిదాన్యం దిగుబడి చాలా బాగుందని, ప్రకృతి అనుకూలించిందని అన్నారు. మండల, జిల్లాస్థాయిఅధికారులతో పాటు, స్థానిక నాయకుల సహకారం తీసుకొని రైతులకు ఏ ఆటంకం లేకుండా, ప్రభుత్వానికి ఏ చెడ్డ పేరు లేకుండా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేపట్టాలని జేడీఏ ఆదేశించారు. 2023 ఫిబ్రవరి నెలాఖరు వరకు రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు జరపనున్నట్లు తెలియజేశారు. నిబంధల ప్రకారం రైతులకు ఎటువంటి నష్టం లేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో రాజాంఏడిఏకె.చంద్రరావు, ఇన్చార్జి వ్యవసాయ అధికారిని పద్మావతి, ఎంపీడీవో బిహెచ్ శంకర్రావు, తాహశీల్దార్ డి ఐజా, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు

సీతం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు రక్తదానం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా డిప్యూటీ స్పీకర్, విజయనగరం నియోజక వర్గ ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి ఆధ్వర్యంలో తన నివాసంలో ఏర్పాటు చేసిన రక్తదాన సిపిఎం లో సీతం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, ఎన్‌సిసి క్యాడెట్లు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల శ్రావణి రక్తదాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

విద్యార్థులకు ట్యాబ్ లు అందజేత

ట్యాబ్ లు అందజేస్తున్న ప్రజా ప్రతినిధులు

విశాలాంధ్ర-డెంకాడ: విద్యార్థుల విద్యా వికాసానికి తోడ్పాటు అందించే నేపథ్యంలో విద్యార్థుల స్మార్ట్ లెర్నింగ్ లో భాగంగా బుధవారం ఎంఈఓ ఏ కృష్ణారావు ఆధ్వర్యంలో నెల్లిమర్ల నియోజక వర్గ స్థాయిలో విద్యార్థులకు జగనన్న ఉచిత ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. శాసన మండల సభ్యులు పెనుమత్స సురేష్ బాబు పాఠశాల 8వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు-నేడు కార్యక్రమం ద్వారా సీఎం విలువలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతోనే పనిచేస్తున్నారని అందులో భాగంగానే ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డెంకాడ మండల పరిషత్ అధ్యక్షులు బంటుపల్లి వాసుదేవరావు , డెంకాడ జెడ్.పి.టి.సి. బడుకొండ లక్ష్మి, పి ఎ సిఎస్ చైర్పర్సన్ రొంగలి కనక సింహాచలం గ్రామ సర్పంచ్ లంక లక్ష్మణరావు ఎంపీటీసీ విసినిగిరి చిన్నప్పల నాయుడు ఎంపీడీవో డిడి స్వరూప రాణి ఉపాధ్యాయ సిబ్బంది ఇతర ముఖ్య నాయకులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

నాక్ గుర్తింపునకు సెంచూరియన్ సన్నద్ధం: వీసి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: సెంచూరియన్ విశ్వవిద్యా లయం 'నాక్' గుర్తింపునకు సన్నద్ధమవుతుందని వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్ రాజు అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాక్ గుర్తింపునకు అవసర మైన సదుపాయాలు విశ్వవిద్యాలయంలో ఉన్నాయన్నారు. ఇదిలావుండగా ఇటీవల జరిగిన ద్వితీయ స్నాతకోత్సవ వేడుకలకు గవర్నర్ బిశ్వభూషన్ జూమ్ సమావేశం ద్వారా పాల్గొని వేడుకలను విజయవంతం చేయడంపై ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన సిబ్బందికి, పాత్రికేయులకు అభినందనలు తెలి పారు. సమావేశంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.ఎస్. వి. రమణారావు, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్. ఎస్. వర్మ, ప్రొఫెసర్ కృష్ణమూర్తి, డీన్ పుష్పలత, డీన్ సన్నీ డియోల్, డాక్టర్ మధు స్మిత చౌదరీ, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ కలప రవాణా దందా.... ! పట్టని అధికారులు

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో అక్రమ కలప రవాణా రాత్రి పగలు అనకుండా వందలాది టన్నులు కటింగ్ ఆర్డర్ లేకుండా తెర్లాం మం డలం నుంచి ఇతర మండలాలకు తర లించుక ుపోతున్నారు. రెవెన్యూ అధికారులకు, పత్రికా రంగం సమాచారం అందించినా మీతో మాకేం పని అని ఫోన్ లిఫ్ట్ చెయ్యడం లేదు. ఒక వేళ లిఫ్ట్ చేసిన ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఫోన్ కట్ చేస్తున్నారు. ఇది ఇక్కడ రెవెన్యూ అధికారుల పరిస్థితి. అక్రమ కలప రవాణా బూర్జు కర్ర అసలు కొయ్యడానికే పర్మిషన్ లేదని తెలిసినప్పటికీ కోసి తరలించుకు పోతున్నారు. అలాగే కాము, నేరేడు, మద్ది, గంగ్రా, ఎంసీ, టేకు పలురకాల వృక్షాలకు పర్మిషన్ లేకుండా తరలించుకుపోతున్నపట్టించుకునే అధికారులే లేరు. ప్రింట్ మీడియా ప్రశ్నిస్తే మీకేం సంబంధం అని ఎదురుదాడి కి దిగుతున్నారు. అలాగే వేలకు వేలు తాటిచెట్లు ఎటు వంటి పర్మిషన్ లేకుండా మిషన్ ల ద్వారా కోసి వాసాలు గా తయారుచేసి టెన్ టైర్ల బల్లకు లోడ్ చేసి ఎటువంటి పర్మిషన్ లేకుండా విదేశాలకు తరలించుకు పోతున్నారు. ఈ తాటి కర్రలు కోసెయ్యడం వల్ల గీత కార్మికులకు ఉపాధి కోల్పోయి లభో దిభో మంటున్నారు. తాటి చెట్లు కోసెయ్యడం తో ఉపాధి కోల్పోతున్నామని, ఆన్లైన్ ద్వారా స్పందన కు గీత కార్మికులు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదన్నారు. ఇక్కడ వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కి మా కల్లు తీసిన కార్మికుల కడుపులు కొడుతున్నారని కల్లు గీత కార్మికులు ఆవేదన చెందుతున్నారు. తక్షణమే ఈ అక్రమ రవాణా ఆపాలని గ్రామ ప్రజలు గీత కార్మికులు కోరుతున్నారు.

ఏఐటీయూసీ జాతీయ సమితి సభ్యురాలుగా కె. స్రవంతి

విశాలాంధ్ర విజయనగరం టౌన్ : కేరళ రాష్ట్రం అలెపూజలో జరిగిన ఏఐటీయూసీ 42వ జాతీయ మహాసభల్లో జాతీయ సమితి సభ్యురాలిగా జిల్లాకు చెందిన కె. స్రవంతి ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనరల్ కౌన్సిల్ కు ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్నుకున్న 23 మంది సభ్యుల్లో తాను ఉండడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జాతీయ సమితి సభ్యునిగా ఎన్నుకున్న ందుకు ఏఐటియుసి జాతీయ నాయకత్వానికి, ప్రోత్సహించిన రాష్ట్ర సమితి నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రానున్న కాలంలో జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఏఐటీయూసీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్మికుల సమస్యలపై పోరాటం చేసేందుకు తాను ఎన్నడూ సిద్ధంగా ఉంటానన్నారు. రానున్న కాలంలో ప్రతి కార్మికులను కలిసేందుకు ప్రయత్నం చేస్తామన్నారు.

అట్టాడలో పశువైద్యశిబిరం

విశాలాంధ్ర - జామి: మండ లంలోని అట్టాడ గ్రామంలో బుధవారం జామి పశువైద్యాధికారి డా. ఎ.అప్పలనాయుడు ఆధ్వర్యంలో పశువైద్యశిబిరం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని 20 పశువులను తనిఖీ చేసారు. వాటిలో 5పశువులకు చూడి తనిఖీలు చేసారు. అలాగే ఆడపెయ్యలు పుట్టే కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్‌లపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీల గురించి వివరించారు. వీటితోపాటు టిఎంఆర్ సంపూర్ణమిశ్రమ దాణాపై వివరాలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోతల అమ్మన్న దొరతోపాటు గ్రామ పెద్దలు, ఎహెచ్ఏ అట్టాడ నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

SOUTH INDIAN Bank

గ్రౌండ్ ఫ్లోర్, మూర్త్యూరి మాన్షన్స్, విజయనగరం రోడ్డు, పోలీస్ స్టేషన్ ఎదుట, కొత్త వలస, ఆంధ్రప్రదేశ్-535183.
ఇ-మెయిల్ ఐడి - br0976@sib.co.in

బ్యాంకులో తనఖాపెట్టిన బంగారు ఆభరణాల వేలం

బ్యాంకు నుంచి పొందిన బంగారు రుణాలు చెల్లించవలసిందిగా పిలుపునిస్తూ ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలకు సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారి విక్రయ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణ మొత్తాలను చెల్లించడంలో రుణగ్రహీతలు విఫలమైనందున ఖాతాల్లో ఉన్న బంగారు ఆభరణాలను "ఉన్నది ఉన్నట్లు ప్రాతిపదిక" & "ఏమి ఉంటే అది ప్రాతిపదిక" & "రికోర్స్ లేని ప్రాతిపదిక" పై దిగువ సంతకందారు ఆన్‌లైన్ వేలం నిర్వహిస్తున్నట్లు ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. కింద పేర్కొన్న విధంగా రుణగ్రహీత ఎకౌంట్ నంబర్ల కొరకు తేదీ :29-12-2022 ఉ॥12:00 గం.నుండి మ॥03:00 గం.ల వరకు https://egold.auctiontiger.net ద్వారా ఆన్‌లైన్‌లో వేలం నిర్వహించబడును.

వ. సం.	బంగారు రుణ ఖాతా సం.	పేరు	తనఖా పెట్టిన తేదీ	తనఖా బంగారం బరువు (మొత్తం బరువు గ్రాముల్లో)	బంగారు రుణం మొత్తం రూ.లలో
1	0976653000001671	ఉల్లి రవి	11-11-2022	53.8	1,90,000/-

మరింత సమాచారం కొరకు దయచేసి 6359575981/9023724780 పై ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్)ను సంప్రదించగలరు.

సం/- మేనేజర్
ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

నాటుసారాను తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

350 సారా ప్యాకెట్లు స్వాధీనం

విశాలాంధ్ర-సాలూరు రూరల్: సారాను మోటారు సైకిల్ పై తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి,350 సారా ప్యాకెట్లను,బైక్ ను స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ యస్సై ప్రయోగమూర్తి తెలిపారు.మంగళవారం ఉదయం విలేఖరులతో మాట్లాడుతూ ముందస్తు సమాచారం మేరకు మంగళవారం ఉదయం సన్యాసిరాజు పేట వద్ద వాహన తనిఖీలను నిర్వహించామన్నారు.అదే సమయంలో అటువైపుగా మోటారు బైక్ తో వస్తున్న వ్యక్తిని ఆపి తనిఖీ చేయగా సారా ప్యాకెట్లను కలిగి ఉండటాన్ని గుర్తించామన్నారు.దీంతో అతనని అదుపులోకి తీసుకున్నా మన్నారు.సారా ప్యాకెట్లను తరలిస్తున్న వ్యక్తి కొయ్యాన వలసకు చెందిన రామన్నదొర అని పేర్కొన్నారు.ఈ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.....

పది పరీక్ష ఫీజు గడువు పెంపు : జిల్లా విద్యాశాఖాధికారి రమణ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పదవ తరగతి పరీక్ష ఫీజు గడువు ఈ నెల 24 వరకూ పెంచడం జరిగిందని జిల్లా విద్యాశాఖాధికారి యస్.డి.వి.రమణ తెలిపారు. ప్రదానోపాధ్యాయుల వెబ్సైట్ లాగిన్ నుండి అపరాధ రుసుము లేకుండా చెల్లించాల్సిన ఫీజు రూ.125 చెల్లించాలన్నారు. రూ.50 అపరాధ రుసుము తో 29 తేదీ వరకు, రూ.200 అపరాధ రుసుము తో 2023 జనవరి 3, రూ.500 తో 2023 జనవరి 9 వరకు పది ఫీజు చెల్లించడానికి గడువు పెంచడం జరిగిందన్నారు. సంబంధిత పత్రాలతో ఆయా తేదీల్లో ఎన్.ఆర్ ఆన్లైన్ లో మాన్యువల్ హార్డ్ కాపీలను సమర్పించాలని తెలిపారు.జిల్లా విద్యాశాఖాది కారి కార్యాలయం కు ప్రదానోపాధ్యాయులు నామినల్ రోల్స్ ఈ నెల 29 నుండి 2023 జనవరి 9 లోగా సమర్పించాలన్నారు.జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం నుండి డి.జి.ఇ కార్యాలయం కు జనవరి 11 లోగా పంపడం జరుగుతుందని వివరించారు.ప్రదానోపాధ్యాయులందరూ పది పరీక్ష ఫీజును సంబంధిత వైబ్సైట్ నుండి పాఠశాల లాగిన్ లో చెల్లించాలన్నారు.

నేడు క్రిస్మస్ తేనీటి విందు

విశాలాంధ్ర-పార్వతీపురం: క్రిస్మస్ పర్వదినం సందర్భంగా తేనీటి విందు కార్యక్రమాన్ని ఈ నెల 22న ఏర్పాటు చేస్తున్నామని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి టి.చంద్ర శేఖర్ బుధ వారం తెలిపారు. 22 న స్థానిక లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో సాయంత్రం 6 గంటల నుండి జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సంఘ ప్రతినిధులు, జిల్లా అధికారులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి : హౌసింగ్ పీడీ



విశాలాంధ్ర-కొమరాడ: గ్రామాల్లో గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా హౌసింగ్ పీడీ పీ రఘురాం అన్నారు. బుధవారం నాగవల్లి నది ఆవల ఉన్న దళియపేట గ్రామంలో గృహ నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మాణాలు జరుగుతున్న ఇల్లును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు గృహ నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తుందన్నారు. అర్హులైన వారికి ఇల్లు మంజూరు చేసి నిధులు సమకూర నిర్మాణాలు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు అవకాశం ఉన్నంతవరకు ఇల్లు నిర్మాణ పనులు వేగవంతం చేసుకుంటే బిల్లులు సకాలంలో లబ్ధిదారుల ఖాతాలో జామ చేయడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులకు ఇసుక సిమ్మెంటు ఐరన్ వంటి సామాగ్రి ప్రభుత్వమే సమకూర్చడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చే సామాగ్రిని ఇల్లు నిర్మించే లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న 64 ఇళ్లను పరిశీలించారు. అవగాహన కల్పిస్తూ నిర్మాణ పనులు వేగవంతం చేసే విధంగా కృషి చేయాలని కోరారు. దీంతోపాటు డి ఈ మోహన్ రవు వర్క్ ఇన్స్పెక్టర్ గణేష్ సర్పంచ్ , తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -కురుపాం: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణీ ,పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజు ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం ముందుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రక్తదాన శిభిరం ప్రారంభించి ఎమ్మెల్యే పుష్పశ్రీవాణీ ,పరీక్షిత్ రాజు రక్తదానం చేశారు. శిభిరం లో 90 మంది రక్త దానం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిబింబించేల ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ చూపిన వారికి మొదటి బహుమతి (25000/విలువ-) ద్వితీయ బహుమతి (వెండి) తృతీయ బహుమతిగా పట్టుచీర అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో ఎమ్మెల్యే కుమార్తె చిన్నారి జగతి డ్యాన్స్, పాట అందరినీ ఆకట్టుకుంది. ఎంపీపీ శెట్టి పద్మావతి, జడ్పీటీసీ సుజాత, సర్పంచ్ సుజాత, ఉపసర్పంచ్ షేక్ ఆదిల్,వైస్ ఎంపీపీ బి.అన్నాజీరావు, రంగారావు, గరుగుబిల్లి ఎంపీపీ ఉరిటి.రామారావు, గుమ్మలక్ష్మీపురం ఎంపీపీ కె.ధీనమయ్య , కొమరాడ ఎంపీపీ శెట్టి శ్యామల, కురుపాం మండల కన్వీనర్ ఇంటికుప్పల గౌరీశంకర్, ఎంపీటీసీలు వి.బంగారు నాయుడు, సంతోషి , మాజీ ఎఎంసి చైర్మన్ నిమ్మల. వెంకటరావు ,సర్పంచ్ లు ,ఎంపీటీసీలు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

పాచిపెంట: పాచిపెంట మండలంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం నాడు మండలం లో గల పలు గ్రామాల్లో స్థానిక నాయకులు కేకులు కట్ చేసి పంచుకున్నారు. కొటికి పెంట,పాచిపెంట గ్రామాల్లో వైఎస్సార్ పార్టీ కార్యాలయం వద్ద సీఎం చిత్రపటానికి పూలమాల వేసి అలంకరించారు. పేదలకు పళ్ళు,దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు, వైయస్సార్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నబాబు, పాచిపెంట ఎంపీటీసీ దండి కొండలరావు ముఖ్యమంత్రి గొప్పతనం గురించి ప్రజలకు తెలియజేశారు.

రైతుల సమస్యలపై సబ్ కలెక్టర్‌తో చర్చలు



సబ్‌కలెక్టర్‌తో చర్చిస్తున్న రైతు సంఘం నాయకులు

విశాలాంధ్ర-పాలకొండ: ధాన్యం తరలింపుల్లో రైతులు ఎదుర్కొం టున్న ప్రధాన సమస్యలపై బుధ వారం పాలకొండ సబ్‌కలెక్టర్ నూరల్ కమల్‌తో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు నేతృత్వంలో రైతు సంఘం నాయకులతో కలిసి ప్రధానమైన ఐదు సమస్యలను సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన తో ఐదు సమస్యలను, రైసు మిల్లర్ల దోపిడీపై ప్రధానంగా మిల్లర్ల మోసాలపై రైతులు ఏవిధంగా నష్టపోతున్నారో అనే అంశాలపై ఆయన దృష్టికి తీసుకువచ్చారు. లోడింగ్, అన్‌లోడింగ్ కూలి చార్జీల విషయాలపై, జంబ్లింగ్ విధానంపై రైతులకు కావాల్సిన గోనె సంచులు, ధాన్యం అందిన వెంటనే ఆ రోజు నుంచి వారం రోజుల్లో రైతుల వ్యక్తిగత ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని ఈ ప్రధాన అంశాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ మిల్లర్లు రైతులను దోచుకునేందుకు ప్రయత్నం చేసినా నేరుగా నా వద్దకు వచ్చి సాక్ష్యాధారాలతో తెలియజేయాలన్నారు. గోనె సంచులు సక్రమంగా అందేవిధంగా చర్యలు తీసుకుంటామని, జంబ్లింగ్ విధానంపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. సబ్‌కలెక్టర్ ను కలిసిన వారిలో జి. అప్పలనాయుడు, సీహెచ్. లక్ష్మీ నారాయణ, కిమిడి రామ్మూర్తి, పి. వైకుంఠరావు, పి. రామినాయుడు, వి. కూర్మారావు, ఎన్, కాంతారావు, బి. లక్ష్మునాయుడు, బి, సూర్యనారాయణ, పి. రమణ, సీహెచ్. అప్పలనాయుడు, సూర్యనారాయణ, పెద్దఎత్తున రైతులు పాల్గొన్నారు.

పి.ఎస్ భవన పనులు పరిశీలించిన ఎస్పీ



విశాలాంధ్ర-భామిని: బత్తిలి డిజిటల్ పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణ పనులు పరి శీలించిన ఎస్పీ విద్యాసాగర్ నాయుడు. ఆంధ్ర ఒడిశా సరిహద్దు బత్తిలి లో నూతనంగా నిర్మాణ పనులును బుధవారం జిల్లా ఎస్.పి పరిశీలించి పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. త్వరితగతిన పనులు చేపట్టి వచ్చే జనవరి నాటికి పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అనంతరం సర్కిల్ పోలీసు సిబ్బంది తో మాట్లాడిన ఆయన రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి కృష్ణారావు,సి. ఐ మురళీధర్,ఎస్. ఐ సీతారాములు పాల్గొన్నారు

అగ్రనాయకులు నడుమ ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు



కేకను కట్ చేస్తున్న వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-పాలకొండ: పట్టణ పరిధి, మండల పరిధి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా పార్టీ శ్రేణులు నిర్వహించారు. ముందుగా వైసీపీ అగ్ర నాయకులు పి. రాజశేఖరం, ఎమ్మెల్యే విశ్వసరాయి కళావతి, ఎమ్మెల్సీ పి. విక్రాంత్‌లు, పార్టీ పరిశీలకులు డోల జగన్‌మోహనరావు, చైర్‌పర్సన్ వై. రాధాకుమారి, ఎంపీపీ బొమ్మాళి బాను ల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సమక్షంలో రాజశేఖరం ఇంటి వద్ద జగన్ పుట్టిన రోజు సందర్భంగా కేక్‌ను కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం బాలికలు, బాలుర జూనియర్ కళాశాల ఆవరణంలో అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో సూపర్డెంట్ జె. రవీంద్రకుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ పట్టణాధ్యక్షులు వి. మన్మధరావు, కమిషనర్ ఎస్. సర్వేశ్వరరావు, ఎంపీపీ ఉపాధ్యక్షులు కె. సూర్యప్రకాష్, వి. అనిల్‌కుమార్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లు, కోఆప్షన్ సభ్యులు, వైసీపీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ చేసిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ మెంబర్ జయమణి

విశాలాంధ్ర-సీతానగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుదవారంనాడు స్తానిక ప్రాథమిక అరోగ్య కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ మెంబర్ సవరపు జయమని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆయన సేవలని కొనియాడారు.రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో వైద్యులు శిరీష, సిబ్బందితో పాటు వైఎస్సార్సీపీ నేత సవరపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి ఉన్నత లక్ష్యాలే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-బెలగాం: విద్యార్థులు ఉన్నత శిఖరాలు సాధించా లనేదే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు.బుధవారం స్థానిక ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరాలని అందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంకల్పంతో ఉన్నారని చెప్పారు. బైజూస్ సంస్థతో ఒప్పందం చేసుకొని విద్యార్థులకు మంచి పాఠ్యాంశాలను డిజిటల్ విధానంలో బోధించుటకు ప్రభుత్వం ఒప్పందం చేస్తుకుందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క విద్యార్థి చదువుకోవాలని అందుకు పేదరికం అడ్డు రాకూడదని లక్ష్యంతో పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి ఉన్నత సంకల్పానికి విద్యార్థులు అందరూ చేతులు కలపాలని, కృషితో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరాలని పిలుపునిచ్చారు.జిల్లాలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ జరుగుతుందని ఇందుకుగాను ప్రభుత్వం 35 కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని జిల్లాలో 9952 మంది 8వ తరగతి విద్యార్థులు ఉన్నారని, 1021 మంది ఉపాధ్యాయులకు మొత్తం10973 టాబ్ లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. టాబ్ తో పాటు అందులో పెట్టిన సాఫ్ట్ వేర్ వెరసి ఒక్కో టాబ్ 32 వేల రూపాయలు వెచ్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండలాల విద్యా శాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటన విజయవంతం చేయండి

మాజీ ఎమ్మెల్సీ జగదీష్ మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు



విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 23న బొబ్బిలి పర్యటన చేస్తున్న సందర్భంగా నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్ , మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బొబ్బిలి చిరంజీవులు అన్నారు .బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ జగదీష్ మాజీ ఎమ్మెల్యే చిరంజీవిలు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన, నిరంకుశత్వం, రాక్షస పాలన, కక్ష సాధింపు ఈ వీటన్నిటిని ప్రజలకు వివరించేందుకు కాను కార్యకర్తల్లో మరింత ఉత్తేజం పరిచేందుకుగాను పర్యటన చేయుచున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని ఓడించి టీడీపీ విజయానికి ప్రతి కార్యకర్త కంకణం కట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, పట్టణ మండలాల అధ్యక్షులు జి రవికుమార్, డి మోహన్ రావు ,కే తిరుపతిరావు,అరకు పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గర్భపు ఉదయభాను సాలా హరిగోపాలరావు, బుడితి శ్రీనివాసరావు, మాజీ పట్టణ అధ్యక్షులు కోల వెంకట్రావు, కౌన్సిలర్ బడే గౌడ్ నాయుడు, అరుకు పార్లమెంటరీ అధికార తెలుగు యువత అధికార ప్రతినిధి ఉపాధ్యక్షులు ప్రదీప్, రవిశంకర్, వెంకంపేట టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు జాగాన ధనంజయ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పెద్దఎత్తున తరలిరండి ...: టిడిపి నేత వాడాడ

విశాలాంధ్ర-పార్వతీపురం: టిడిపి జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు ఈనెల 23న బొబ్బిలి వస్తున్నందున పెద్ద ఎత్తున టిడిపి నాయకులు,అభిమానులు, కార్యకర్తలు తరలిరావాలని పార్వతీపురం నియోజక వర్గం టిడిపి నాయకులు వాడాడ రాము పిలుపునిచ్చారు. టిడిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇదేమి కర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొనే నిమిత్తం ఆయన వస్తున్నారని చెప్పారు. 23న బొబ్బిలిలో బైకు ర్యాలీతోపాటు భారీ మీటింగు ఉంటున్నందున నియోజక వర్గంలోని మూడు మండలాల నాయకులు, యువకులు, కార్యకర్తలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. బొబ్బిలి నియోజక వర్గం ఇంచార్జి బేబీనాయన నాయకత్వం చంద్ర బాబు నాయుడు పర్యటనతో రాష్ట్ర స్థాయిలో మార్మోగాలని తెలిపారు. చంద్రబాబు నాయుడు బొబ్బిలి పర్యటన ఉత్తరాంధ్ర టిడిపికి మంచిఊపునిస్తుందని ఆయన అన్నారు.

విశాలాంధ్ర

గురువారం 22 డిసెంబర్ 2022

ఘనంగా క్రిస్మస్ హైటీ

సంఘానికి ఉపయోగపడాలి : కలెక్టర్

పరోపకారమే క్రీస్తు మార్గం : జెడ్పీ చైర్మన్

విశాలాంధ్ర-విజయనగరం: క్రీస్తు బోధనల సారాన్ని అర్థం చేసుకొని, ప్రతీ ఒక్కరూ సంఘానికి ఉపయోగ పడాలని జిల్లా కలెక్టర్ ఏ.సూర్యకుమారి కోరారు. జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో , స్థానిక కంటోన్మెంట్ సిఎస్ఐ చర్చ్ లో క్రిస్మస్ హైటి కార్యక్రమం బుధవారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేసి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ ఛైర్మెన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, పరోపకారమే క్రీస్తు బోధనల సారమని పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగ పడినప్పుడే, బోధనలకు సార్థకత లభిస్తుందన్నారు. క్రైస్తవుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, డిఆర్వో ఎం.గణపతిరావు, జిల్లా పర్యాటక శాఖాధికారి పి.ఎన్.వి. లక్ష్మీ నారాయణ, మైనారిటీ సంక్షేమ శాఖాదికారి టి.చంద్ర శేఖర రావు, క్రైస్తవ పెద్దలు ఆర్.ఎస్.జాన్, జాన్ మోజెస్, బిషప్ ఫిలోమెన్, ప్రీస్లి, అషా జాన్, ఆనంద్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

23 నుంచి మంత్రి

బొత్స సత్యనారాయణ జిల్లా పర్యటన

విశాలాంధ్ర-విజయనగరం: రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ గురువారం రాత్రి జిల్లాకు వస్తున్నారు. 23న ఉదయం 10-30 గంటలకు పార్వతీపురం చేరుకొని లయన్స్ క్లబ్ లో జిల్లా పార్టీ సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1-30 గంటలకు సీతానగరంలో బయలుదేరి శ్రీకాకుళం వెళతారు. అక్కడ జిల్లా పార్టీ సమావేశంలో పాల్గొని సాయంత్రం 6-30 గంటలకు నగరంలోని తన నివాసానికి చేరుకుంటారు. 24న ఉదయం 10-30 గంటలకు బొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీలో పాల్గొంటారు. మధ్యాహ్నం 4 గంటలకు మెరక ముడిదాం మండలం ఇప్పలవలస లో రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయం భవనాలు ప్రారంభిస్తారు. అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటిస్తారు.

అంబరాన్నంటిన జగనన్న జన్మదిన సంబరాలు

వాడవాడలా పలు సేవా కార్యక్రమాలు

ఎస్.కోటలో ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి ఆధ్వర్యంలో సంబరాలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఎస్.కోట పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎస్.కోట జంక్షన్ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రఘురాజు, నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయకుమార్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రి 50వ పుట్టినరోజుని పురస్కరించుకుని భారీ కేకును ఎమ్మెల్యే కట్ చేసి ఎమ్మెల్సీ రఘురాజు, పరిశీలకులు విజయకుమార్, నాయకులు, అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం రక్త దాన రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించారు. ముఖ్యమంత్రి జన్మదినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమం కూడా చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయకుమార్, నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన మండల పార్టీ అధ్యక్షులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పూసపాటిరేగ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 50 వసంతం అడుగుపెడుతున్న సందర్భంగా, పూసపాటిరేగ లో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ మరియు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రతివాడ అప్పలనాయుడు,ఎంపీపీ శ్రీమతి మహంతి కళ్యాణి జడ్పిటిసి సీత లక్ష్మి మండల వైస్ ఎంపీపీ చంటి రాజు అల్లాడ రమేష్, మండలానికి చెందిన అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎస్.కోటలో ప్రత్యేక ప్రార్థనలు

శృంగవరపుకోట: వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదినోత్సవం సందర్భముగా ముఖ్యమంత్రి ఆరోగ్యం పదికాలాల పాటు చల్లగా ఉండాలని, ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, మళ్ళీ ఆయనే ముఖ్యమంత్రి కావాలని బొడ్డవరలో గల రామాలయంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు, వైస్ ఎంపీపీ సుధా రాజు దంపతులు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్. సోమేశ్వరరావు, స్థానిక సర్పంచ్ మీనా, ఎం.పి.టి.సి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు కేకులు పంపిణీ

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మ దినం పురస్కరించుకొని, ఎస్. కోట వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధా రాజు ఆధ్వర్యంలో ఎస్.కోటలో జరిగిన కార్యక్రమంలో మండ లంలో గల ప్రభుత్వ పాఠశాలన్నింటికీ కేకులను బుధ వారం పంపిణీ చేసారు. కార్యక్రమంలో ఎస్.కోట మేజర్ పంచాయితీ సర్పంచ్ జి.సంతోషికుమారి, ఎం.పి.టి.సిలు మజ్జి దేవి, వాకాడ సింహాచలం, బొడ్డెటి ఆదిలక్ష్మి, కిల్తంపాలెం సర్పంచ్ సుంకరి ఈశ్వరరావు, నాయకులు గంగరాజు, రమణ, సూరి అప్పారావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



గరివిడి: ముఖ్యమంత్రి 50వ జన్మదిన వేడుకలు సందర్భంగా విజయనగరం జిల్లా వాలంటీర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పిల్లా సుధాకర్ ఆధ్వర్యంలో మండల వాలంటీర్ అసోసియేషన్ సభ్యులు,,, వాలంటీర్లు,, గరివిడి శ్రీరామ్ నగర్ దివ్యాంగుల వసతి గృహంలో ఆహార పంపిణీ, పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వసతిగృహ ఇంచార్జ్ మూర్తి, వాలంటీర్లుకు అభినందనలు తెలిపారు.

గుర్ల: మండల కేంద్రంలోని సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎంపిపి పొట్నూరు ప్రమీల, వైసిపి నాయకులు పొట్నూరు సన్యాసి నాయుడు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కె వి సూర్యనారాయణ రాజు, జెడ్పీటీసీ శీర అప్పల నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకుల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తిరుపతి రావు, వైసిపి నాయకులు అంబళ్ళ చిన్నారావు, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు మధు, వరద ఈశ్వరరావు, రవిబాబు, స్వామి నాయుడు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

వాసవి వృద్ధాశ్రమంలో పండ్లు, రొట్టెలు పంపిణీ

విజయనగరంటౌన్ : ప్రచారంజక పాలన సాగిస్తున్న ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా నగరం లోని వైసీపీ కొత్తపేట జోనల్ కార్యాలయం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఫూల్‌బాగ్ లోని ద్వారకా మయి అందులో పాఠశాల, వాసవి వృద్ధాశ్రమలు పండ్లు, రొట్టెలు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జోనల్ ఇన్చార్జులు ఎస్‌వివి రాజేష్, ముద్దాడ మధు, ముచ్చు శ్రీనివాసరావు లు మాట్లాడుతూ ప్రచారం చేయక పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాలని అభిలషించారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బండారు ఆనంద్, పార్టీ నాయకులు ఈసరపు రామకృష్ణ , వేముల శివప్రసాద్, మెంద వెంకటరమణ, కొత్తపేట జోన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

జాకేరులో 110మందికి చీరలు, దుప్పట్లు పంపిణీ

పాటూరులో వేలాదిమందికి అన్న సమారాధన

వేపాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మ దినోత్సవ సంబరాలు మండలంలోని పలు గ్రామాల్లోఅంబరాన్ని అంటాయి. ఎంపిడిఓ కార్యాలయంలోను,మండలంలోని సచి వాలయాల్లోను సీఎం జగన్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని జాకేరు గ్రామ సర్పంచ్ బుద్ధ చిన్న మ్మలు అప్పలనాయుడు దంపతులు బుధవారం గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన ఎల్ దుర్గాభవాని, కె ప్రశాంతి, వి మంగలక్ష్మి లకు వెండి విగ్రహాలను ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జెడ్పీటీసీ ఎస్ అప్పారావు ల చేతుల మీదుగా ను అలాగే జగనన్న ఆశయాలు అనే అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలైన గనివాడ శివ, పి మౌనిక, ఎల్ దుర్గా భవానీలకు వెండి విగ్రహాలను పంపిణీ చేశారు. అలాగే ఈ దంపతులు గ్రామంలోని 110మంది నిరుపేదలకు చీరలు రగ్గులు సమకూర్చగా ఎంపీపీ, జెడ్పీటీసీలు వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగ్గిబాబు, సొంపురం ఎంపిటిసి ఆకుల సత్యనారాయణ , చామలాపల్లి సర్పంచ్ కోలా సతీష్, వైసీపీ నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అంతకు ముందు స్థానిక సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసారు. అలాగే పాటూరు లో వైసీపీ నాయకులు ద్వారపూడి గంగునాయుడు, స్థానిక నాయకుల ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి భారీ స్థాయిలో అన్నసమారాధన ఏర్పాటు చేశారు. అలాగే కుమ్మపల్లిలో సర్పంచ్ నౌడు అరుణ, నౌడు శ్రీను, ఎంపీపీ సత్యవంతుడు తదితరుల ఆధ్వర్యంలో జరిగిన సీఎం జన్మదిన వేడుకలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. అదే విధంగా ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ పట్నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటచేసిన కేక్ ను ఎంపీపీ సత్యవంతుడు కట్ చేసి సీఎం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి: ఎమ్మెల్సీ

నెల్లిమర్ల : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు అన్నారు. సిఎం జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు బుధవారం కుసుమంచి వృద్ధా శ్రమంలో దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు మొయిద సూరిబాబు, దవళ లక్ష్మణరావు ఉన్నారు.

ఎంపీపీ బంటుపల్లి ఎమ్మెల్సీ సురేష్ బాబు ఆధ్వర్యంలో..

డెంకాడ: వైస్సార్సీపీ ఎంపీపీ బంటుపల్లి వాసు దేవరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పి. సురేష్ బాబు అధ్యక్షతన మండల కార్యాలయములో ఘనంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జననేత జగనన్నకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ. సీఎం జగన్ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో దేశంలో ముందు ఉన్నారన్నారు. మళ్ళీ సీఎంగా జగన్మోహన్ రెడ్డి ని గెలుపించుకుంటామని అన్నారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బద్దుకొండ లక్ష్మి గ్రామ సర్పంచి లెంక లక్ష్మణరావు ఎంపీటీసీ వినినిగిరి అచ్చుమ నాయుడు పి ఎ సిఎస్ చైర్ పర్సన్ రొంగలి కనక సింహాచలం వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీలు వైసీపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

93 మంది రక్తదానం

గజపతినగరం: గజపతినగరంలో 93 మంది రక్తదానం చేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో జడ్పిటి సభ్యులు కుమారుడు గార షణ్ముఖ శ్రీనివాస్ తో ప్రారంభించారు. నియోజకవర్గంలో గల ఐదు మండలాల నుంచి వచ్చి రక్తదాన శిబిరముల పాల్గొన్నారు. రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసినందుకు గజపతినగరం ఎమ్మెల్యే అప్పల నరసయ్య ధన్య వాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు జ్ఞాన దీపిక చలం నాయుడు హైమావతి జి సింహాద్రి నాయుడు జడ్పిటిసిలు తవుడు సూర్య ప్రకాశరావు నరసింహ మూర్తి సరయు మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు రమేష్ నాయుడు ఇది బిల్లి కృష్ణ జైహింద్ కుమార్ వైసీపీ నాయకులు బెల్లాన త్రినాధ రావు కరణం ఆదినారాయణ గేదెల జగదీష్ పల్లి తదితర్లు పాల్గొన్నారు

జడ్పిటిసి రైతు రాజేశ్వరి ఆధ్వర్యంలో...

దత్తిరాజేరు: మండలంలో గల పెదమానాపురం గ్రామ సచివాలయంలో బుధవారం జడ్పిటిసి రైతు రాజేశ్వరి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 50 వ జన్మదిన వేడుకలు ముందుగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా మరడాం,టి బూర్జివలస, గడసాం ప్రతీ గ్రామం లో కేక్ కట్ చేశారు. రోగులకు పండ్లు,రొట్టె లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మండల శ్రీనివాసరావు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భామినిలో జగనన్న జన్మదిన వేడుకలు

మొక్కలు నాటుతున్న దృశ్యం

భామిని: ఊరూర ఘనంగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు. ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు పురస్కరించుకుని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమా నులు బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు కొరమ కూడలి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు నివాళుర్పించారు.అనంతరం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి వైస్ ఎం.పి.పి బొనగడ్డి ధర్మారావు చేతుల మీదుగా పాలాభిషేకం నిర్వహించి వేడుకలు నిర్వహించారు.స్థానిక ఆదర్శ పాఠశాల అవరణంలో ప్రిన్సిపాల్ రఘుపాత్రుని శివకుమార్ ,అటవీ శాఖ అధికారులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయం గా పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నని వారన్నారు. పల్లెల్లో జన్మదిన వేడుకలుతో సందడి వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో పార్టీ నేతలు అగుతముడి రఘు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మకుమారీస్ చేపట్టిన వనమహోత్సవం

విశాలాంధ్ర -విజయనగరంటౌన్: పర్యావరణ పరిరక్షణను ప్రతీ విద్యార్థి సామాజిక బాధ్యతగా భావించి ఒక మొక్కనాటి సంరక్షించాలని బ్రహ్మకుమారీ మాధురి సూచించారు. కల్పతరువు కార్యక్రమంలో భాగంగా విజయనగరంలో ఎస్‌కె డిగ్రీ & పీజీ కళాశాలలో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వ బోర్డు ఫర్ కమ్యూనిటీ డెవలప్మెంట్ హైయర్ ఎడ్యుకేషన్, బ్రహ్మకుమారీస్ సంస్థ సంయుక్తంగా తలపెట్టిన కల్పతరువు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. చెట్లను నాటి వాటి పెంపకంపై విద్యార్థుల్లో చైతన్యం తీసుకొస్తున్నట్లు తెలిపారు. పెద్దఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మొక్కలు నాటి, సంరక్షించడం సామాజిక బాధ్యతగా విద్యార్థులు భావించాలని సూచించారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పొన్నాడ వెంకటరమణ మృతి మండలానికి తీరనిలోటు

డాక్టర్ సుంకరి రమణమూర్తి

విశాలాంధ్ర-గరివిడి : చీపురుపల్లి మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ చీపురుపల్లి నియోజకవర్గ వైకాపా సీనియర్ నాయకులు పొన్నాడ వెంకటరమణ గారి మృతి ఈ ప్రాంతానికి తీరనిలోటని ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు, వైకాపా ప్రచార విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుంకరి రమణమూర్తి పేర్కొన్నారు. తేదీ 21-12-2022 ఉదయం 11 గంటలకు అర్తమూరు గ్రామంలో స్వర్గీయ పొన్నాడ వెంకటరమణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుంకరి రమణమూర్తి మాట్లాడుతూ, ఈ ప్రాంత అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించి, రాజకీయాలలో నైతిక విలువలతో పోరాటం చేసిన మంచి నాయకుడు పొన్నాడ వెంకటరమణ అని కొనియాడుతూ, ఇటు పార్టీలోను, అటు సామాజికంగాను, ఉన్నతమైన ఆశయాలతో పనిచేసిన నాయకుడని, ప్రతి వ్యక్తికి అందుబాటులో ఉండేవారని, అటువంటి నాయకుడు లేకపోవడం ఈ ప్రాంతానికి తీరనిలోటని తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు ఉత్తరాంధ్ర విద్యార్థి సేన మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు లెంక సూర్యనారాయణ, సుబుద్ధి శ్రీరామ్, చైతన్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి

మాజీ ఎంపీపీ చంద్రశేఖర రావు



విశాలాంధ్ర-డెంకాడ: జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు డిసెంబర్ 24న విజయనగరం జిల్లాలో బహిరంగసభ సందర్భంగా మండలములోని టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామంలో ప్రతి ఇంటి నుండి తరలివచ్చి చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావుకోరారు.రూట్ మ్యాప్ లో భాగంగా నాతవలస సెంటర్ వద్ద చంద్రబాబునాయుడు గారికి ఘనంగా స్వాగతం పలకాలని తెలిపారు. ఈ మేరకు బుధవారందాని ెమండలం టీడీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డెంకాడ మండలం రావు, డెంకాడ మండలం మాజీ జడ్పీటీసీ పతివాడ అప్పలనారాయణ, డెంకాడ మండలం టీడీపీ అధ్యక్షులు పల్లె భాస్కర్ రావు, విజయనగరం పార్లమెంటరీ టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిదిండి పాణీరాజు రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి పతివాడ శివ రామ విద్య సాగర్ నాయుడు , తెలుగు దేశం పార్టీ నాయకులు బంటుపల్లి మురళి , మాజీ ఎంపిటీసీలు, మాజీ సర్పంచ్లు, క్లస్టర్ ఇంఛార్జులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, తెలుగు యువత నాయకులు, తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్తే లక్ష్యంగా విద్యా సంస్కరణలు

- ఉచిత ట్యాబ్ల్ పంపిణీలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

-ఏపీలోనే ఇటువంటి అవకాశాలు: కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: విద్యార్థినీ, విద్యార్థుల బంగారు భవిష్యత్తే ప్రధాన లక్ష్యంగా విద్యా రంగంలో ఎన్నో విప్లవాత్మక సంస్కరణలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, దానిలో భాగంగానే ఉచిత ట్యాబ్ల్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పేర్కొ న్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్యకు అధిక ప్రాధా న్యత ఇస్తూ పలు సంస్కరణలు చేసిందని గుర్తు చేశారు. ఒక పక్క చదువు, మరొ పక్క బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తూ విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తోందని ఉద్ఘాటించారు. ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్ల్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన స్థానిక ధర్మపురి జిల్లా పరిషత్ వేదికగా కలెక్టర్ ఎ. సూర్యకుమారితో కలిసి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న చిన్నారులు సౌజన్య, హరినాథ్, ఆంగ్లంలో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి అమలు చేస్తున్న విద్యారంగ సంబంధిత పథకాల గురించి వివరించారు. వీరిని డిప్యూటీ స్పీకర్, కలెక్టర్ అభినందించి ఆశీర్వదించారు. ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి విద్యార్థులను, తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. ట్యాబ్ల్ పంపిణీ ఉద్దేశాలను వివరించారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులు అనర్గళంగా ఆంగ్లంలో మాట్లా డ ట మే దీనికి మార్పుకు నిదర్శనమని డిప్యూటీ స్పీకర్ అన్నారు. అనంతరం విజయనగరం నియోజకవర్గానికి సంబంధించి 260 మంది విద్యార్థులకు డిప్యూటీ స్పీకర్, కలెక్టర్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా ట్యాబ్ల్ అందజేశారు. కలెక్టర్ ఎ. సూర్యకుమారి మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్‌లోనే ఇలాంటి అద్భుత అవకాశాలు, వసతులు అందుబాటులో ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రయివేటుకు ధీటుగా ఈ రోజు వసతులు అందుబాటులోకి వచ్చాయని గుర్తు చేశారు. జిల్లా వ్యాప్తంగా 457 పాఠశాలలను ఎంపిక చేసి ట్యాబ్ల్ అందజేసేందుకు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. 18 వేల మంది విద్యార్థులు, 2457 మంది ఉపాధ్యాయులకు లబ్ధి చేకూరనుందని వివరించారు. బైజ్యూస్ కంటెంట్ తో కలిపి ఒక్కో ట్యాబ్‌కు రాష్ట్ర ప్రభుత్వం రూ.32 వేలు కేటాయించిందని తెలిపారు. వీటి నిమిత్తం జిల్లాకు రూ.58 కోట్లు కేటాయించినట్లు కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో డీఈవో లింగేశ్వరరెడ్డి, ఏపీసీ స్వామినాయుడు, మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ రేవతి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నాన్-భవిత సెంటర్ వద్ద ఫిజియోతెరపీ క్యాంపు



విశాలాంధ్ర -తెర్లాం/ బాడంగి: బాడంగి మండలంలో నాన్-భవిత సెంటర్ యందు మంగళవారం ఫిజియోతెరపీ క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమా న్ని బాడంగి జెడ్పీటీసీ పెద్దింటి రామారావు మరియు ఎమ్పీడీఓ అక్కారావు పరిశీలించారు. ఈ కార్యక్రమం లో వీరితో పాటు ఫిజియోతెరపీ సిబ్బంది పాల్గొన్నారు.

గోవిందపురం లో ఇదేం ఖర్మ

విశాలాంధ్ర-పూసపాటిరేగ: నెల్లిమర్ల నియోజకవర్గం ఇంఛార్జు పతివాడ నారాయణ స్వామి నాయుడు ఆద్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి గోవిందపురం గ్రామం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాతూ ఇంత రాజ్యాంగ విరుద్ధం గా పర్పిపాలన ఎప్పుడు చూడలేదన్నారు కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు మహంతి శంకర్రావు మాజీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, స్వామినాయుడు,కనిమెల్ల మాజీ ఎంపీటీసీ దూరగాసి సూర్యారావు, రెల్లివలస.ఇజ్జు రౌతు ఈశ్వరరావు గోవిందపురం ఎక్స్ సర్పంచ్ విక్రం జగన్నాథ, నెల్లిమర్ల నియోజకవర్గటీడీపీ నాయకులు పాల్గొన్నారు.

భూయజమానులకు హక్కులకల్పనే రీసర్వే లక్ష్యం

రైతులు సహకరిస్తేనే సర్వే మరింత వేగం

విశాలాంధ్రతో తహశీల్దార్ హేమంత్‌కుమార్

విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలో ఏళ్ళ తరబడి భూసమస్యలు పెండింగ్‌లో ఉండిపోతున్నాయని, ఈనేపథ్యంలో భూయజమానులకు శాశ్వత హక్కులను కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం రీసర్వే చేపడుతోందని తహశీల్దార్ జి. హేమంత్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో విశాలాంధ్రతో మాట్లాడుతూ రీసర్వేపై పలు అంశాలను ప్రస్తావించారు. రీసర్వే అనేది ప్రస్తుతం రైతులకు వరం వంటిదన్నారు. ఏన్నో ఏళ్ళగా దాక్యుమెంట్లు ఉన్నా ఆన్‌లైన్ కాకపోయిన వారికి ఈసర్వే ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అలాగే ఎటువంటి డాక్యుమెంట్లు లేకపోయినా సాగు చేస్తున్న వారిని రీసర్వే సమయంలో గుర్తించి వారిని సాగుదారులుగా నమోదు చేయడం జరుగుతుందన్నారు. వీటితో ప్రధానమైన 22ఎ భూములపై తగిన నిర్ణయం తీసుకునే అవకాశం ఉందన్నారు. ఈభూములపై ఎటువంటి కోర్టు తగాదాలు లేకుండా అభ్యంతరాలు లేకుండా ఉన్న భూములపైనా, తప్పుగా నమోదైన భూములపైనా పరిశీలన చేసి జిల్లా అధికారులకు ప్రతిపాదనలను పంపించి పరిష్క రించడం జరుగుతుందన్నారు. మండలంలో మొత్తం 28 రెవెన్యూ గ్రామాలు ఉండగా వాటిలో ఇప్పటికే 5 గ్రామాలలో రీసర్వే పూర్తయిందన్నారు. మరో 3 గ్రామాలలో జన్నివలస, సోమ యాజులపాలెం, పావాడ రీసర్వే చేపడుతున్నామన్నారు. సర్వేకు ముందుగా గ్రామాలలో గ్రామసభ నిర్వహించి ఏఏ సర్వే నెంబర్లలో సర్వే చేస్తామో తెలియజేస్తామన్నారు. భూయజ మానులకు హక్కులను కల్పించేలా చేపట్టిన రీసర్వేతో అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. రీసర్వే సమయంలో ఎటువంటి ప్రభుత్వ భూములు ఉన్నా, రహదారులు ఉన్నా నమోదు చేస్తామన్నారు.

ప్రతీ ఒక్కరూ దానగుణం కలిగి ఉండాలి : - ఎమ్మెల్సీ ఇందుకూరి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ప్రతీ ఒక్కరూ తమకు ఉన్న దాంట్లో దానం చేసే గుణం కలిగి ఉండాలని ఎమ్మెల్సీ ఇందు కూరి రఘురాజు సూచించారు. శ్రీసత్యసాయి ట్రస్ట్ ఫర్ యూనివర్సల్ వెల్ఫేర్ వారి సౌజన్యముతో బొడ్డవర రామాలయంలో పేద గిరిజనులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అధ్యక్షతన బుధవారం చేపట్టారు. ఈ సందర్భముగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కూడు, గూడు, గుడ్డ లేని ఎంతో మంది పేదలు బాధపడుతున్నారని, వారికి సహాయం చెయ్యడానికి శ్రీ సత్యసాయి ట్రస్ట్ ఫర్ యూనివర్సల్ వెల్ఫేర్ సంస్థ ముందుకువచ్చి సహాయ కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేసినందుకు నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. ఎస్.కోట పరిసర గిరిజన గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నారని, కార్యక్రమంలో ఎం.పి.పి నండి సోమేశ్వరరావు, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, స్థానిక సర్పంచ్ కుమారి మీనా, ఎం.పి.టి.సి లక్ష్మి, వైస్ సర్పంచ్ అప్పారావు, వార్డు మెంబర్లు, శ్రీ సత్యసాయి ట్రస్ట్ ఫర్ యూనివర్సల్ వెల్ఫేర్ సంస్థ ప్రతినిధులు, పెదఖండేపల్లి సర్పంచ్ యాళ్ళ రమణ, ఎం.పి.టి.సి బోదల దేముడు, నాయకులు మురళీరాజు, సన్యాసిదేముడు, కేతా వీరన్న పాల్గొన్నారు.

ఆంధ్రా అంబేద్కర్ పి.వి రావు



విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా రాజ్యాంగ హక్కుల ఉద్యమంలో మాలల రిజర్వేషన్లు కాపడటానికి తన ప్రాణాలను ధారపోసిన ఆంధ్రా అంబేద్కర్ స్వర్గీయ పి.వి రావు అని మాల మహానాడు రాష్ట్ర ప్రదాన కార్యదర్శి జీవబందు లోగిశ రామకృష్ణ అన్నారు. బుధవారం స్వర్గీయ పి.వి రావు 17వ వర్దంతి సందర్భంగా జిల్లా మాల మహానాడు కార్యలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి, కొవ్వొత్తులు వెలిగించి పి.వి రావు అమర్ రహె, పివి రావు ఆశయాలు సాదిస్తామని ప్రాణాలు అయిన అర్పిస్తాం వర్గీకరణ ఆపేస్తాం జోహార్ పివి రావు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా లోగిశ రామకృష్ణ మాట్లాడుతూ అంబెద్కర్ ఆశయ సాదనాల్లో ఎస్సీ,ఎస్టీ వర్గాల అబివృద్ధి సంక్షేమం కోసం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా తన ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా మాలలు హక్కులు కోసం ఎంతో శ్రమించి ప్రజా పోరాటాలు చేస్తు మరియు న్యాయస్థానం ద్వారా మాలలకు ఇచ్చిన రాజ్యాంగ హక్కులను కాపాడిన పి.వి రావు మాల జాతిలో ఆణిముత్యం అన్నారు. రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు అన్ని ఏకమై మాలలు అన్నీ రంగాల్లో ఎదిగిపోయారని వారికి రిజర్వేషన్లు తీసివేయాలని అసెంబ్లీ లో తీర్మానం చేసినప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్రతో పర్యటించి మాలలు పట్ల రాజకీయ పార్టీలు అనుసరిస్తున్న వైకరిని ఎండగడుతూ మాలపల్లెల్లో సభలు సమావేశాలు ఏర్పాటు చేసి మాలలు ఐక్యత కోసం మాల మహానాడును ఏర్పాటు చేశామన్నారు. ఆ పోరాటంలో ఆయన డిల్లి ఆంధ్రా భవన్ లో గుండెపోటుతో మరణించారన్నారు. కావున మాలలంతా ఆయన ఆశయసాదన కోసం వర్గీకరణ వ్యతిరేక పోరాటానికి ముందుకు రావాలని పిలుపునిస్తమన్నారు.

సత్యా కళాశాలలో యాంటీ డ్రెస్ పై అవగాహన సదస్సు



విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : స్థానిక తోట పాలెం లో గల సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో మా ఊరు విజయనగరం మరియు రోటరీ క్లబ్ వారు సంయుక్తంగా డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు మరియు సే నో టు డ్రగ్స్ అని ప్రతిజ్ఞ చేయించారు .ఈ కార్యక్రమంలో ఏం నర్సింగరావు లాయరు, త్రినాధరావు, పత్రికా రిపోర్టర్ మరియు రమేష్ , సాఫ్ట్ వేర్ కంపెనీ అధినేత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మనకోసం కష్టపడే తల్లిదండ్రులకు మనం చదివి ఉన్నత స్థితిలోకి వెళ్లి మంచి పేరు తెచ్చి పెట్టాలని ఇటువంటి మత్తు పదార్థాలకు బానిస కాకూడదని మనకు మన చుట్టూ ఉన్న స్నేహితులు చెప్పిన మత్తు పదార్థాల జోలికి పోకూడదని దాని వలన ఆరోగ్యం పాడవడంతోపాటు విద్యార్థులు కెరీర్ కూడా పోతుందని అంతేకాకుండా ఎన్నో దుష్పరిణామాలు కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని కావున విద్యార్థులు జాగ్రత్త వహించాలని చెప్పారు. విద్యార్థులు తమంతట తాముగా ఎవరూ కూడా ఈ మత్తు పదార్థాల జోలికి వెళ్లరని వారిని ఈ డ్రగ్స్ మాఫియా ఈ మత్తు పదార్థాల మత్తులోనికి దించుతున్నదని చెప్పారు. నేటి సమాజంలో పొగ తాగడం, సోషల్ డ్రింకింగ్ చేయడం ఒక అలవాటుగా మారిపోయిందని, ఇటువంటి వాటికి విద్యార్థులు దూరముగా ఉండాలని ఆకాంక్షించారు. ఒకసారి ఇటు ఇటువంటి వాటికి అలవాటు పడితే మానుకోవడం కష్టమని ముందుగానే వాటికి దూరంగా ఉండటం మంచిదని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవమణి, అధ్యాపకులు, డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు జగనన్న కానుక నాణ్యమైన విద్య : ఎమ్మెల్యే పుష్పశ్రీవాణీ

విశాలాంధ్ర - కురుపాం : విద్యార్థులందరికీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కానుక అందరికీ నాణ్యమైన విద్య అని ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణీ అన్నారు. బుధవారం ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు కు మంజూరు చేసిన బైజూస్ ట్యాబ్ లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన విద్య అందిస్తే విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిర పడతారని అందుకే నాణ్యమైన విద్య కు అదిక ప్రాధాన్యత ఇచ్చి నాడు.. నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ సౌకర్యాలు ,అమ్మ ఒడి..విద్యాదీవెన ,జగనన్న గోరుముద్ద ద్వారా

నాణ్యమైన పౌష్టికాహారం ,తాజాగా బైజూస్ కంపెనీ ద్వారా కార్పొరేట్ స్థాయి ఆన్లైన్ విద్య కు శ్రీకారం చుట్టారని అన్నారు. నియోజకవర్గంలో కురుపాం 19 పాఠశాల విద్యార్థులు కు702, గుమ్మలక్ష్మీ పురం 17 పాఠశాలల వారికి861, కొమరాడ 17 పాఠశాలలు కు 442 ,జియ్యమ్మ వలస 19 పాఠశాలలుకు 580 మొత్తం 88పాఠశాలల కు 3079 మంజూరు చేశారని అన్నారు. ఒక్కో దాని విలువ సుమారు ముప్పై వేల రూపాయలు ఉంటుందన్నారు. విద్యార్థులు థ్యాంక్యూ జగన్ మామ అంటూ నినాదాలు చేశారు. మండల విద్యాశాఖ తరపున ఎమ్మెల్యే పుష్పశ్రీవాణీని శన్మానం చేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ మరిశర్ల. బాపూజీ నాయుడు, ఎంపీపీ శెట్టి. పద్మావతి, జడ్పీటీసీ సుజాత, సర్పంచ్ సుజాత, ఉపసర్పంచ్ షేక్ ఆదిల్, తల్లి తండ్రులు కమిటీ ఛైర్మన్ రాయిపిల్లి. శ్రీనివాస్, ఎంఈఓలు ఎస్.సత్య నారాయణ, నారాయణ స్వామి, సీతం నాయుడు, ప్రధానోపాధ్యాయులు టి.శంకర్రావు, జిసిడిఓ రోజా రమణి, ఉఫాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులు మిల్లర్ల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదు

విశాలాంధ్ర - పార్వతీపురం/ పార్వతీపురం టౌన్ : రైతులు మిల్లర్ల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని జాయింట్ కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని విక్రయిస్తే సరిపోతుందని ఆయన స్పష్టం చేశారు. మిల్లర్ల వరకు వెళ్లాల్సిన అవసరం లేదని పునరుద్ఘాటించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల వద్ద 40 కిలోల 180 గ్రాముల బరువు కచ్చితంగా పాటించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. 40 కిలోల ధాన్యం బరువు, 180 గ్రాముల గోనె సంచి బరువు మాత్రమే నమోదు చేయడం జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. పాలకొండ, సీతంపేట, భామిని, వీరఘట్టం మండలాల నుండి కొన్ని సార్లు 80 కిలోలు వస్తున్నాయని, అటువంటి పరిస్థితుల్లో 80 కిలోలు మరియు బస్తా బరువు మాత్రమే తూకం వేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగం వంజు కుందన్నారు. జిల్లాలో 1.91 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ ఖరీఫ్ లక్ష్యంగా నిర్ణ యించడం జరిగిందని ఆయన చెప్పారు. ధాన్యం కొనుగోలు నాణ్యతను కచ్చితంగా పాటించడం ద్వారా మద్దతు ధర వస్తుందని ఆయన చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఐదు రకాల నాణ్యతా ప్రమాణాల పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని ఈ మేరకు వ్యవసాయ సహాయకులు, టెక్నికల్ సహాయకులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని చెప్పారు. రైతుల నుండి ముందుగానే ధాన్యం నమూనాలు తీసుకొని వాటిని పరీక్షించి రైతులకు తెలియజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రైతులకు మిల్లర్లకు మధ్య ఎటువంటి సంబంధం లేదని ఆయన మరోసారి స్పష్టం చేశారు. జిల్లాలో గోనె సంచులను అలాగే రవాణా చార్జీలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. రైతులు కూడా సంచులను ఏర్పాటు చేసుకోవడం, రవాణా చేస్తే రవాణా చార్జీలను చెల్లించే అవకాశాన్ని కల్పించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ చెప్పారు. ధాన్యం కొనుగోలు పై జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ లను (08963293037, 7702003585) ఏర్పాటు చేశామని రైతులు తమ సందేహాలకు లేదా వివరాలకు కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. రైతులు అందించిన ధాన్యాన్ని రాండం అలకేషన్ విధానంలో వివిధ మిల్లులకు కేటాయించే విధంగా రాష్ట్రం విధానపరమైన నిర్ణయం తీసుకుందని ఆ మేరకు వాటిని కచ్చితంగా చేపడుతున్నట్లు జాయింట్ కలెక్టర్ చెప్పారు.

సూరమ్మపేటలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని సూరంపేట సచివాలయం పరిధిలోని సూరమ్మపేట గ్రామంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో "గడప గడపకు మన ప్రభుత్వ" కార్యక్రమంను బుధ వారం మూడోరోజు కూడా ఈ సచివాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే జోగారావుకు మాజీ ఎంపిపి, ఎంపీటీసీ బొంగు వరలక్ష్మి, సర్పంచ్ చిట్టపులి సాంబన్న దొర మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు, వైసీపీనాయకులు మండలత్రినాథ, బొంగు సత్యన్నారాయణ తదితరులు, మహిళలు ఘనస్వాగతం పలికారు. గ్రామంలో ఎమ్మెల్యే జోగారావు గడప గడపకు వెళ్లి ప్రజలనుకలుసుకుని వారి యోగ క్షేమాలను తెలుసుకొని, వారికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అన్నీ సవ్యంగా అందు తున్నదే లేనిదీ అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించి, దీవించి మరలా ముఖ్యమంత్రి చేయాలని, తనకు కూడా ఆశీస్సులను అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు ఎంపీపీ బలగ శ్రీరాములు నాయుడు, జడ్పీటీసీ బాబ్జి, మండల వైసీపీ నాయకులు పోల ఈశ్వర నారాయణ, ఆర్వీపార్థసారథి, తెంటు వెంకటప్పల నాయుడు, నడిమింటి రామకృష్ణ, కొత్నాన రత్నాకర్, అంబటి కృష్ణంనాయుడు, సర్పంచుల మహేష్, అన్నం నాయుడు, లక్ష్మణరావు,రాము, తిరుపతిరావు, నారాయణరావు, ఉమా, శ్రీనివాస రావు, భాస్కర రావు, వెంకట నాయుడు, శ్రీహరినాయుడు తదితర సర్పంచ్లు, ఎంపీటీసీలు, నాయకులు, మండలఅధికారులు, సూరమ్మపేట సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, కార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

డాక్టర్.బి ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల వసతి గృహం తనిఖీ

విశాలాంధ్ర - కొమరాద : డా.. బి. ఆర్.అంబేద్కర్ గురుకులంను ఉమ్మడి జిల్లాల జిల్లా సమన్వ యకర్త డి చంద్రావతి ఆకస్మిక సందర్శన చెప్పాటారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి జిల్లాల సమన్వయ కర్త బి.. చంద్రావతి ఆమె వెంట వచ్చిన కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో

ఆకస్మిక సందర్శన జరిగింది. ఈ సందర్శనలో భాగంగా పాఠశాలకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించి సంతృప్తిని చెందడం జరిగింది. తరువాత భోజనాలు ని సందర్శించి పిల్లల తింటున్న భోజనం జిల్లా సమన్వయకర్త చంద్రావతివారి కమిటీ సభ్యులందరూ పిల్లలు భోజనాలను కూడా రుచి చూసి సంతృప్తి చెందారు. పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు తల్లి దండ్రులకు ఆమె ఫోన్ చేసి పాఠశాల విషయాల పిల్లలు చదువు గురుంచి తల్లిదండ్రులు అడిగి తెలుసుకోవడం జరిగింది. తల్లిదండ్రులు పాఠశాలలో అన్నిరకాల సౌకరాలు బాగా ఉన్నాయి. పిల్లలు అన్నిరకాలుగా బాగా అభివృద్ధి చెందుతున్నారు అని చెప్పడం జరిగింది. పాఠశాలలో జరుపుకుంటున్న సెమీ క్రిస్టిమస్ వేడుకలు లో పాల్గొన్నారు డీసీఓ చంద్రవతితో పాటు వారి టీమ్ సభ్యులు తోపాటు గురుకులం ప్రిన్సిపాల్ రజనికుమారి మరియు భోధన సిబ్బంది భోదనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యా విధానాలు బాగుంటేనే భవిష్యత్తు తరాలు బాగుంటాయి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : విద్యా విధానాలు బాగుంటేనే భవిష్యత్తు తరాలు బాగుపడతాయని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. ఎస్.కోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ప్రభుత్వం 8వ తరగతి విద్యార్థులకు కేటాయించిన ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదినం పురస్కరించుకొని, ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్సీ రఘురాజు కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ సీఎం జగనన్న రాష్ట్రంలోని విద్యార్థులను డిజిటల్ దిశగా నడిపించడంతో పాటు కరోనా వంటి విపత్కర పరిస్థితులు తలెత్తినప్పుడు అభ్యసనాన్ని కొనసాగించేందుకు వీలుగా ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతోన్న విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేయాలని నిర్ణయిం చారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రఘురాజు, నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయకుమార్, రాష్ట్ర బి.సి కొప్పలవెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, డిసిసిబి చైర్మన్ వేచలపు వేంకట చినరామునాయుడు, స్థానిక ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, జెడ్పీటిసి సభ్యులు ఎమ్.వెంకటలక్ష్మి, వైస్ ఎం.పి.పి.లు ఇందుకూరి సుధారాజు, వెంకటరమణ, సర్పంచ్ జి.సంతోషికుమారి, నియోజక వర్గంలోని ఇతర ఎం.పి.పిలు శ్రీనివాసరావు, గోపమ్మ, జెడ్పీటిసి నెక్కల శ్రీదేవి, నియోజకవర్గమునకు చెందిన రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ల డైరక్టర్లు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎం.పి.టి.సిలు, వార్డు మెంబర్లు, మాజీ సర్పంచులు, ఎం.పి.టి.సిలు, ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

మైనింగ్ అనుమతుల కోసం ప్రజాభిప్రాయ సేకరణ

విశాలాంధ్ర - గరివిడి : గరివిడిలోని కొండ పాలెం పంచాయితీ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 20/పి లో 21.587 హెక్టార్లలో మాంగనీస్ తవ్వకాలకు సంబంధించి మెసర్స్ ఆర్ బి ఎస్ ఎస్ డి ఆధ్వర్యంలో అనుమతులు కోసం కొండపాలెం ప్రాంతంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు ప్రజలు హాజరై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా డిఆర్ఓ గణపతి రావు మాట్లాడుతూ పర్యావరణానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మైనింగ్ నిర్వహణకు చర్యలు చేపట్టాలని సూచించారు. పరిసర గ్రామాల ప్రజలకు పర్యావరణానికి ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మైనింగ్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిసర ప్రాంతాల ప్రజల అభిప్రాయాల మేరకు మొక్కలు నాటే కార్యక్రమాలు రహదారి అభివృద్ధి కార్యక్రమాలతో పాటుగా ప్రజలు అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకొని మైనింగ్ నిర్వహణ చేపట్టాలని యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ సుదర్శన్, తహసీల్దార్ టీ గోవిందు, గరివిడి జెడ్పీటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, గరివిడి మేజర్ సర్పంచ్ ప్రమీల, మాజీ ఎంపీపీ కొనసి కృష్ణ నాయుడు, బమ్మిడి అప్పలస్వామి ఎడ్ల అప్పారావు,వలిరెడ్డి లక్ష్మణ, జనసేన నాయకుడు తుమ్మగంటి సూర్యనారాయణ, డిఎఫ్ అని కంపెనీ యాజమాన్యం ప్రతినిధులు, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర విద్యార్థుల సదస్సును విజయవంతం చేయండి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఈనెల 22వ తేదీన విశాఖపట్నంలో డాబా గార్డెన్స్ వద్ద అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరుగునున్న ఉత్తరాంధ్ర వెనుక బాటుతనానికి అభివృద్ధి కాకపోతే మూల కారణాలు అనే అంశంపై జరుగుతున్న ఉత్తరాంధ్ర విద్యార్థుల సదస్సును విజయవంతం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ రాష్ట్ర సహాయ కార్యదర్శి కే గౌతమి కోరారు. బుధవారం వీటికి సంబంధించిన గోడపత్రికలను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఆవిష్క రించారు. విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ జిల్లా సహాయ కార్యదర్శి ఎం వరిమిల, జిల్లా కోశాధికారి డి శివ, బి రాకేష్, కె కుమార్ పాల్గొన్నారు

సీఎం సహాయ నిధి పేదలకు గొప్ప వరం

విశాలాంధ్ర - బొబ్బిలి : సీఎం సహాయనిధి ఆపదలో ఉన్న పేదలకు గొప్ప వరం లాంటిదని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలో గల నలుగురు వ్యక్తులకు గాను 3 లక్షల 5 వేల రూపాయలు చెక్కులను ఆయన చేతుల మీదుగా సంబంధిత వ్యక్తులకు అందజేశారు. వైయస్సార్సీపి ప్రభుత్వం అధికారం చేపట్టాక అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని ఆయన అన్నారు. వైఎస్ ఆర్సిపి అధికారంలోకి వచ్చిన నుండి నియోజక వర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు 91 మందికి సీఎం సహాయనిధి ద్వారా 69 లక్షల 43 వేల రూపాయలు అందిందని ఆయన తెలిపారు. నియోజకవర్గ పరిధిలో గల రామభద్రపురం మండలం సోంపురం గ్రామానికి చెందిన నవర అనే వ్యక్తి గుండె శస్త్ర చికిత్స కోసం 10లక్షల రూపాయలను ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి మంజూరు చేశారని తెలిపారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాల నాయుడు, ఎమ్మెల్యే తనయుడు శంబంగి శ్రీకాంత్, వార్డు కౌన్సిలర్లు బొత్స రమణమ్మ, తెంటు పార్వతి, పాల్గొన్నారు.

మొక్కజొన్న పంట పరిశీలన

విశాలాంధ్ర - గజపతినగరం : మండలంలోని పలు గ్రామాలైన తుమ్మాపల్లి కొత్త శ్రీరంగరాజపురం కాలం రాజుపేట గ్రామాల్లో మొక్కజొన్న పంటను బుధ వారం వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఏఆర్ఎస్ శాస్త్రవేత్త ఎం.వివి శ్రీనివాసరావు ఏరువాక శాస్త్ర వేత్త స్వాతి గజపతి నగరం సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు మహారాజాన్ మండల వ్యవసాయ అధికారి సిహెచ్ ధనలక్ష్మిలు మొక్క జొన్న పంటను సందర్శించి పోషక యాజ మాన్యం కత్తెర పురుగు నివారణ చర్యలపై అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ శాఖ సహాయకులు మస్తాన్ ఏపీసి ఎన్ ఎఫ్ సిబ్బంది సత్యనారాయణ అప్పలనాయుడు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

విశాలాంధ్ర - నెల్లిమర్ల : డ్వాక్రా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి వైసిపి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు అన్నారు. బుధవారం నెల్లిమర్ల మండలం రామతీర్థంలో అగరబత్తిల, దూప్ స్టిక్స్ తయారీ శిక్షణా కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలను ఆర్థిక స్వాలంభన సాధించాలని ఉద్దేశంతో వారి పేరిటే ప్రభుత్వ పథకాలు అందిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే సలహా సభ్యులు అంబళ్ల శ్రీరాములు నాయుడు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, ఎంపీడీఓ గిరిబాల, రమణ రాజు, ఇఓపీఆర్డీ భానోజీరావు, ఎపిఎం సత్యనారాయణ పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు చేపట్టాలి

పాచిపెంట - విశాలాంధ్ర : కోటికి పెంట పంచాయతీలో కోటికి పెంట పంచాయితీలో విధి విధానాల ప్రకారం ప్రతి ఆరు నెలలకు ఒకసారి పారిశుధ్యం పనులు చేపట్టవలసి వుంది. ఈ మేరకు ప్రభుత్వం నిబంధనలను తుచా తప్పకుండా అమలు చేస్తున్న పాచిపెంట మండలం కొటికి పెంట పంచాయతీ

సర్పంచ్ ఇజ్జాడ అప్పల నాయుడుకు ప్రజలు అభినందిస్తున్నారు. క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ వేడుకలు పురస్కరించు కొని ప్రజలు ఆరోగ్యం దృష్ట్యా ముందుగానే పారిశుధ్యం పనులు చేపడుతు న్నామన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అప్పలనాయుడు విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు పలు జాగ్రత్తలు పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని కాచిన వేడినీరు తీసుకోవాలని కోరారు. ఇంట్లో వీధిలో ఊడ్చిన చెత్తను ఊరికి దూరంగా పార వెయ్యాలని కోరారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

విశాలాంధ్ర - కొమరాడ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్ర తిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సచి వాలయ వ్యవస్థ ఉద్యోగులు సక్రమంగా సమయ పాలన పాటించాలని ఎంపీడీవో ఎల్వి అప్పారావు అన్నారు. బుధవారం విక్రమపురం గ్రామ సచివాల యాను ఆయన ఆ అస్మిక తనిఖీ చేపట్టారు. ముందుగా సచివాలయంలో ఉన్న పలు రికార్డులను పరిశీలించారు. చెప్తావా ముందుగా సచివాలయ ఉద్యోగుల హాజర పట్టికను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తి శైల అవగాహన కల్పించాలని ఉద్యోగులకు ఆదేశించారు. సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉంతు వారికి సేవలు సక్రమంగా అందించాలన్నారు. వివిధ సమ స్యల పరిష్కారం కోసం సచివాలయం కు వచ్చే ప్రజలకు సక్రమంగా సమాధానాలు చెప్పి వారిని గౌర వించాలని అన్నారు. వచ్చే ప్రజలకు నిర్లక్ష్యంగా సమా ధానం చెప్పిన వారికి గౌరవించక పోయినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చట్టాలపై అవగాహన ఉండాలి: సీఐ

విశాలాంధ్ర - నెల్లిమర్ల : చట్టాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని సిఐ విజయనాథ్ అన్నారు. నెల్లిమర్లలోని సికెఎం ప్రభుత్వ జూనియర్ కళా శాలలో ఎస్ఐ పి.నారాయణరావు ఆధ్వర్యంలో చట్టాలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా సిఐ విజయనాథ్ మాట్లాడుతూ పిల్లలపై నేరాల నియంత్రణ చేయడానికి పోస్కో చట్టాన్ని కఠినంగా అమలు చేయనున్నట్లు చెప్పారు.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : ఈ నెల 22 నుండి 24 వరకు విజయనగరం జిల్లాలో జరగనున్న చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలనీ ఆ పార్టీ పోలిట్బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. సైకో ముఖ్యమంత్రి పాలనలో విసిగి వేసారిన ప్రజలకు భరోసానివ్వడానికే తమ పార్టీ అదినేత విజయనగరం వస్తున్నారని చెప్పారు. ఈ మేరకు జిల్లా పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. నమ్మి ఓట్లేసిన ప్రజలను నిండా ముంచేసిన ముఖ్యమంత్రి సీఎం జగన్ అని అయ్యన్న పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించారు. 25 లక్షల ఇల్లు నిర్మించి ఒక్క రూపాయికే ఇస్తామని ఎన్నికల ముందు చెప్పిన జగన్ ..అధికారంలోనికి వచ్చి నాలుగు సంవత్స రాలు కావోస్తున్నా కనీసం నాలుగు ఇల్లు కూడా నిర్మించలేదని ఆక్షేపించారు. ఇళ్ళ స్థలాల్లో గుంతలు పూడ్చివేత పేరుతో ఆరు వేల ఎనిమిది వందల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. ఇసుక మాఫియా పెచ్చురిల్లుతుందని...రాష్ట్రంలో ఇసుక లభించక పోవడంతో భవన నిర్మాణ రంగం కుదేలయ్యిందని విమర్శించారు. అదే విధంగా మద్యం దుకాణాలలో ఆన్లైన్ పేమెంట్ విధానం ఎందుకు లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రే దొంగ కావ డంతో కంపెనీలన్నీ పక్క రాష్ట్రానికి తరలిపోతు న్నాయని అయ్యన్న వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపికి బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని జోశ్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలిట్ బ్యూరో సభ్యులు అశోక్ గజపతిరాజు, టీడిపి నేతలు పతివాడ నారాయణస్వామి నాయుడు, బుద్దా వెంకన్న, జిల్లా అద్యక్షుడు కిమిడి నాగార్జున, అదితి గజపతిరాజు, గాదు చిన్నికుమారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి మెరుగైన సేవలు

గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : సీఎం జగనన్న ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి మెరుగైన సేవలు, సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోట మండలం, తిమిడి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి గ్రామంలో అట్టడుగు స్థాయికి చేర్చే వరకు ప్రభుత్వం కృషి చేస్తుందని, వల్లెల ఆర్థిక ప్రగతికి జగనన్న ప్రభుత్వం పెద్దపీట వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వినిశెట్టి వెంకటరమణ, స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, పోతానపల్లి వెంకటరావు, వెంకటరమణ పేట రామకోటి, స్థానిక సర్పంచ్ ఒబ్బిన సత్యనారాయణమ్మ,ఎంపీటీసీ ధర్మారావు, ఒబ్బిన సతీష్, పిల్లా రమణ, గోకెడ అప్పలనాయుడు, ఒబ్బిన వినోద్, పాపల కృష్ణ, వసి సర్పంచ్ బంగారు నాయుడు, చామలపల్లి సూర్యారావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

విశాలాంధ్ర - వేపాడ/ లక్కవరపుకోట : ఈ నెల 23, 24న బొబ్బిలి విజయనగరం నియోజకవర్గాల వర్గాలలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని పెందుర్తి మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. బుధవారం శృంగవరపుకోట ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో లక్కవరపుకోటలో వారి నివాసంలో నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల సమావేశం ఏర్పటుచేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పెందుర్తి మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ హాజరయ్యారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23, 24 తేదీల్లో బొబ్బిలి, విజయనగరం నియోజకవర్గంలో పర్యటనలో భాగంగా జిల్లాలో టిడిపి జాతీయ అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటిస్తారని నాయకులు కార్యకర్తలు దృష్టిలో పెట్టుకొని జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని, భారీ స్థాయిలో కార్యకర్తలు, ప్రజలను హాజరైలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ నియోజకవర్గంలోని అయా మండలాల అధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు, క్లస్టర్లు ఇంచార్జీలు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వెల్నెస్ సెంటర్లో వాటర్ ట్యాంక ప్రారంభం

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని జాకేరు గ్రామపంచాయతీ సచివాలయ పరిధిలోని వెల్నెస్ సెంటర్లో త్రాగునీరు మరియు చేతులు శుభ్రపరిచే వాటర్ ట్యాంక్ ను ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు(సతీష్), జడ్పిటిసి సభ్యులు శానాపతి అప్పలనాయుడు,చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ వచ్చే రోగులకు ఈ వాటర్ ట్యాంకు ఎంతో ఉపయోగకరమన్నారు.అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదినం రోజున ఈ వాటర్ ట్యాంకును ప్రారంభించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగ్గిబాబు,గ్రామ మాజీ ఉప సర్పంచ్ బుద్ధ అప్పలనాయుడు, చామలాపల్లి సర్పంచ్ కోలా సతీష్,సోంపురం ఎంపీటీసీ ఆకుల సత్యనారాయణ, గుడివాడ సర్పంచ్ గోపి,వైసిపి నాయకులు బుద్ధా కృష్ణ,దుల్ల అప్పన్న,బొడ్డు శ్రీను,ఎంపీడీవో సాయి కూర్మనాద్ పట్నాయక్, పంచాయతీ కార్యదర్శి ప్రభుదాసు,ఏ.ఎన్.ఎం, ఎం.ఎల్.హెచ్.పి, సచివాల సిబ్బంది,వాలంటీర్లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - గరివిడి : నేడు బుధ వారం నాడు ఇదేమి ఖర్మ మన రాష్ట్రనికి కార్యక్రమంలో భాగంగా జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మన జిల్లాలోని రాజాం నియోజకవర్గానికి వస్తున్నారు కావున గరివిడి మండలం లోని ప్రతీ పంచాయతీ నుంచి సర్పంచ్,ఎక్స్ సర్పంచ్ లు మరియు ఎక్స్ ఎంపీటీసీ లు మరియు యువకులు , అభిమానులు మరియు కార్యకర్తలు అందరూ ఈరోజు సాయంత్రం 4:00 గంటలకు చీపురుపల్లి నియోజకవర్గ ఇంచార్జి కిమిడి నాగార్జున ఇంటి వద్దకు వచ్చి చీపురుపల్లి నుంచి రాజాం వరకు మన ప్రియతమ నేత కిమిడి నాగార్జున తో కలసి భారీ ర్యాలీగా రాజాం నియోజకవర్గానికి వెళ్లాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు, సారేపాక సురేష్ కుమార్ ఓ ప్రకటనలో కోరారు.

మరిపివలసలో సీఎం పుట్టిన రోజు వేడుకలు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని మరిపివలస గ్రామంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు బుదవారం మండలంలోని ప్రజా ప్రతినిదులు, నాయకులు సమక్షంలో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే జోగారావు కేకు కోసి అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, మాజీ ఎంపిపి బొంగు వరలక్ష్మి, ఎంపీపీ బలగ శ్రీరాములు నాయుడు, జెడ్పీటీసీ బాబ్జి, సర్పంచు అప్పల నరసమ్మ సాంబన్నదొర పాల్గొన్నారు.

చెరకు, ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీలు

విశాలాంధ్ర - సీతానగరం : మదలంలోని నిడగల్లు గ్రామంలోని చెరుకు కొనుగోలు కేంద్రాన్ని, ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ ఆనంద్ బుదవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రవాణా తదితర అంశాలపై ఆరా తీశారు. ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసు కున్నారు. దళారులు ప్రమేయం లేదని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, రెవెన్యూ అధికారి మోహిని,పంచాయతీకార్యదర్శి తిరుపతి రావు, గ్రామవ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం కొత్తవలస గ్రామాన్ని సందర్శించారు. అక్కడ ధాన్యం కొనుగోలుగూర్చి సర్పంచ్ రెడ్డి అనిత అప్పలనాయుడు వివరించారు. రైతులు ఈఏడాది సంతృప్తిగా ఉన్నామని చెప్పారు. రెవెన్యూ, పంచాయతీ, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

రైతు భరోసా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు

విశాలాంధ్ర- పార్వతిపురం రూరల్ : రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని పార్వతిపురం సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్ శ్రీనివాస్ అన్నారు బుధవారం మండలంలోని సంఘం వలస రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రమును మండల వ్యవసాయ అధికారి ఆ రేఖ తో కలిసి పరిశీలించారు రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యమును ఆయా మిల్లర్లకు దగ్గరుండి పంపించారు . ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాస్ వ్యవసాయ అధికారి రేఖ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ఆయా గ్రామాలు సమీపంలో ఉన్న రైతు భరోసా కేంద్రాలకు తరలించి విక్రయించాలని సూచించారు రైతులు తీసుకువెళ్లిన ధాన్యాన్ని ప్రభుత్వం సూచించే విధంగా తేమ నాణ్యత తదితర అంశాలను పరలోనికి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గిట్టుబాటు ధరకే రైతులు వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. మధ్య వర్తులను దళారులను నమ్మి మోసపోకుండా ఉండాలన్నారు. దాన్యం విక్రయించే విషయంలో ఇటువంటి విషయాలు తెలుసుకోవాలన్న రైతు భరోసా కేంద్రంలో వద్దకు వెళ్తే పూర్తి సమాచారాన్ని అందిస్తారని తెలిపారు . రైతులు ఆయా రైతు భరోసా కేంద్రాల వద్ద మాత్రమే విక్రయించి గిట్టుబాటు ధరను పొంది లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - గజపతినగరం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు విజయనగరం పర్యటన ఈ నెల 24న విజయవంతం చేయాలని నియోజకవర్గ పరిశీలకులు లు విశాఖ దక్షిణ మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వనితనం చూపిస్తేనే గుర్తింపు లభిస్తుందని అలాగే అన్ని చోట్ల విభేదాలు ఉన్నాయని విభేదాలు విస్మరించి చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలని తమ ప్రతాపం చూపించాలని అన్నారు. సుమారు 20 వేల మందితో స్వాగతం పలకాలని కోరారు. అనంతరం గజపతినగరం నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ కే ఏ నాయుడు మాట్లాడుతూ గజపతినగరం నాలుగు రోడ్ల జంక్షన్లో స్వాగతం పలికి అనంతరం నియోజక వర్గం నుండి విజయనగరం కోట జంక్షన్ వద్ద జరిగే బహిరంగ సభకు వేల మందితో సాగనంపి సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సభ నుండి విజయనగరం వై జంక్షన్ వరకు సాగనంపాలని కోరారు ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మీ నాయుడు, కోరాడ కృష్ణ, పెద్దింటి మోహన్, కొండపల్లి భాస్కర్ నాయుడు, మాజీ జడ్పిటిసి సభ్యులు బండారు బాలాజీ, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు చైతన్య బాబు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, టిడిపి నాయకులు బొడ్డు ఉమామహేశ్వరరావు, గుసిడి జగన్నాథం, ఆలమూరు నారాయణరావు, కోడి సతీష్, గొల్లు కన్నం నాయుడు మరియు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.